క్లుప్తంగా

ఉపాధి హామీలో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి



బలభద్రపురం జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలిస్తున్న పీడీ జగదాంబ

బిక్కవోలు: లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసి ఉపాధిహామీ పథకంలో జిల్లాకు అగ్ర స్థానంలో నిలపాలని డ్వామా పీడీ పి.జగదాంబ సూచించారు. గురువారం ఆమె మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. బలభద్రపురం, బిక్కవోలు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు. అనంతరం ఉపాధిహామీ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాకు 2024 మార్చి నాటికి 58 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా ఇచ్చారని, ప్రస్తుతం 40 లక్షల పనిదినాలు కల్పించినట్టు వివరించారు. మిగతా పని దినాలు కూడా పూర్తిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ జి.శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయానికి భక్తుల రద్దీ



బాబా ఆలయంలో బాలుడికి తులాభారం

రాజానగరం: అన్నదాన సాయిగా పేరొందిన రాజానగరంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో కార్తిక మాసం మొదటి గురువారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. రాజానగరంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబాను దర్శించుకున్నారు. కొందరు తమ చిన్నారులకు పటిక బెల్లంతో తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం హారతి అనంతరం జరిగిన అన్నసమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సినీనటుడు కాంతారావు శత జయంతి



బూరుగుపూడి రామకోవెల వద్ద కాంతారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న అభిమానులు

మధురపూడి: సినీనటుడు టీఎల్ కాంతారావు శత జయంతిని గురువారం కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సినీ విశ్లేషకుడు అడబాల మరిడియ్య మాట్లాడుతూ చలనచిత్ర రంగానికి ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రెండు కళ్లయితే కాంతారావు మూడో కన్నుగా ఉన్నారన్నారు. 150 సినిమాల్లో ఎన్నో విభిన్నమైన పాత్రలకు ప్రాణం పోసిన మహానటుడని కొనియాడారు. స్థానిక బుజ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత కాంతారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంతారావు అభిమాని సుక్కిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ జానపద చిత్రాల్లో కత్తిని సునాయాసంగా తిప్పడంతో కత్తి కాంతారావుగా ప్రేక్షకుల గుండెల్లో నిలిచారన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

రంగంపేట: రంగంపేట మండల పరిషత్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ శ్రీరామరాజు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు, కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్నతో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులతో శాఖల వారీగా సమీక్ష ఉంటుందన్నారు. అధికారులు హాజరై తమ శాఖల ప్రగతిని వివరించాలని సూచించారు. అనంతరం మండల సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ పుట్టా సోమన్న చౌదరి రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆవిష్కరిస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనపర్తి: అనపర్తి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు రాజమహేంద్రవరం ఈఈ దాట్ల శ్రీధర్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకూ స్థానిక ఇందిరానగర్, మార్కండేయపురం, మెయిన్‌రోడ్డు, మార్కెట్ రోడ్, శేషగిరిరావుపేట, కెనాల్ రోడ్డు, మండలంలోని కొప్పవరం, లక్ష్మీనరసాపురం, మహేంద్రవాడ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

అన్నదాత సంక్షేమం.. ప్రభుత్వ లక్ష్యం..

- రైతులకు అండగా జగన్ సర్కార్
- ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు



పొలానికి వెళ్లి ధాన్యం నమూనాలు సేకరిస్తున్న ఆర్‌బీకే సిబ్బంది

రాజానగరం: ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధర అందించి, అన్నదాతల కళ్లల్లో ఆనందాన్ని చూడాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న జగన్ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు గతంలో కంటే ముందుగానే ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వంలో కోతలు పూర్తవుతున్నాయనగా అరకొరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అన్నదాతలకు అనువైన సమయంలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తూ, నేరుగా పొలాల నుండే కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

అన్నదాతలకు మేలు

ఖరీఫ్ సీజన్‌లోప్ వరి కోతలు ముమ్మరమవుతున్న వేళ, అన్నదాతలకు మేలు చేకూర్చేలా ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంది. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకేలు) ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని పొలాల నుంచే నేరుగా కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీకేల్లోని టెక్నికల్ సిబ్బందే క్షేత్రస్థాయికి వచ్చి, రైతులు పండించిన ధాన్యం నాణ్యతను పరిశీలించి, నమూనాలు తీసుకువెళతారు. తదుపరి ఎప్పుడు వచ్చేదీ తెలియజేసి, ఆరోజున ధాన్యాన్ని తీసుకువెళ్లి, అందుకు ఆధారంగా రైతుకు సంబంధిత ఆర్‌బీకే నుంచి రశీదు అందజేస్తారు.

ఆశాజనకంగా దిగుబడి

వరిదిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఎకరానికి 35 నుంచి 40 బస్తాల వరకు వస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలను అనుసరించి, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2183 నిర్ణయించారు. అదే 75 కిలోల బస్తాకు రూ.1,637గా ఉంది. గత సీజన్‌లో క్వింటాల్ ధాన్యం ధర రూ.2,040, అలాగే 75 కేజీల బస్తా రూ.1,530 ఉండేది. సాధారణ రకం అంటే స్వర్ణ ఎంటీయూ 1121 ధాన్యం రకాన్ని అనుసరించి ధరను నిర్ణయిస్తారు.

మంచి ధర ఇస్తున్నారు



ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంటూ వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోంది. సీఎం జగన్ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగానే ధాన్యం కొనుగోళ్లలో సీజన్ సీజన్‌కి ఎంతోకొంత హెచ్చు ధరను నిర్ణయించి, రైతన్నలకు మేలు చేకూరుస్తున్నారు. ప్రస్తుతం సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2183, అలాగే 75 కిలోల బస్తాకు రూ.1,637 నిర్ణయించడం హర్షణీయం.

– పి. రామకృష్ణ, రైతు, సంపత్‌నగరం, రాజానగరం మండలం

21 రోజుల్లోనే నగదు జమ



ఆర్‌బీకేల ద్వారా విక్రయించిన ధాన్యానికి రైతులకు చెల్లించాల్సిన సొమ్ములను 21 రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. ఇందుకోసం రైతులు రైస్‌మిల్లర్లను సంప్రదించాల్సిన పని లేకుండా ధాన్యం తీసుకునే మిల్లును కంప్యూటర్ ద్వారా ఆర్‌బీకేలే నిర్ణయిస్తాయి. ఒకవేళ ధాన్యం విక్రయించే సమయంలోగానీ, తర్వాత గానీ ఏవిధమైన ఇబ్బందులు వచ్చినా పౌరసరఫరాల కేంద్రానికి 1902 లేదా 155251 నంబర్లకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులే స్వయంగా లేదా కూలీల ద్వారా రవాణా చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటే అందుకు అయ్యే చార్జీలను ప్రభుత్వ లెక్కల ప్రకారం 21 రోజులలో ధాన్యం సొమ్ములతో పాటు చెల్లిస్తారు.

– కె.సూర్యరమేష్, వ్యవసాయాధికారి, సీతానగరం మండలం

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రూ.4.72 కోట్ల జల్‌జీవన్ పనులకు శంకుస్థాపన



జి.మామిడాడలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరికీ పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని ఆరు గ్రామాల్లో ఉన్న జగనన్న కాలనీల్లో రూ.4.72 కోట్లతో నిర్మించే వాటర్ ట్యాంక్‌లు, ఇంటింటికీ ఉచిత కుళాయి కనెక్షన్లు, పైపులైన్ నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. జి.మామిడాడలోని 1, 2, 3, 4 లేఅవుట్లలో రూ.1.69 కోట్లు, గండ్రేడులో రూ.30.43 లక్షలు, కాండ్రేగులలో రూ.56.28 లక్షలు, పెదపూడిలో రూ.70.23 లక్షలు, అచ్యుతాపురత్రయంలో రూ.1.01 కోట్లు, రామేశ్వరంలో రూ.50 లక్షలతో ఈ నిర్మాణ పనులు చేపడతారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌లో నియోజకవర్గంలో సుమారు రూ.43 కోట్లతో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో తాగునీరు అందించే పనులు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆయా పనులను ప్రజల పర్యవేక్షణలో అధికారులు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఇవన్నీ సకాలంలో వినియోగంలోకి తేవడానికి కృషి చేస్తున్నామన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, డీఈ కె.శ్రీదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లంక మున్ని, కుడిపూడి మాధవీలత, అడబాల అనురాధ, కొటికలపూడి చినబాబు, కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

525 క్యూసెక్కుల సాగునీరు విడుదల

సీతానగరం: పురుషోత్తపట్నంలోని తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి 525 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశామని జలవనరుల శాఖ డీఈ వెంకట్రావు గురువారం తెలిపారు. పుష్కర–1 నుంచి రెండు మోటార్లు, పుష్కర–2 నుంచి ఒక మోటారు ద్వారా మెట్ట ప్రాంత పొలాలకు నీరు వదిలామన్నారు. నీటిమట్టం 14.1 మీటర్లు ఉందన్నారు.

పీరారామచంద్రపురం ఉప సర్పంచ్‌గా కేఎస్ఎన్ రెడ్డి ఏకగ్రీవం



కేఎస్ఎన్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: మండలంలోని పీరారామచంద్రపురం ఉప సర్పంచ్‌గా కర్రి సత్యనారాయణరెడ్డి(కేఎస్ఎన్ రెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పీరారామచంద్రపురం గ్రామ పరిధిలోని 10 వార్డులకు ఒక్కొక్క అభ్యర్థి నామినేషన్ వేయడంతో అవన్నీ ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో సర్పంచ్‌గా తేతల సుధాకరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్ పదవికి ఆరో వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కర్రి శ్రీనివాసరెడ్డి, ఏడో వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కర్రి సత్యనారాయణరెడ్డి మధ్య కుదిరిన జంటిల్మెన్ ఒప్పందం ప్రకారం.. తొలి రెండున్నరేళ్లు శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. గత నెల శ్రీనివాసరెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిక్కవోలు ఈఓఆర్డీ జి.భవాని, అనపర్తి ఈఓఆర్డీ కేయూఆర్ఎల్ పద్మజ గురువారం ఉప సర్పంచ్ పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాల్గొన్న మూడో వార్డు సభ్యుడు డి.తాతారెడ్డి ఉప సర్పంచ్ అభ్యర్థిగా కేఎస్ఎన్ రెడ్డి పేరును ప్రతిపాదించగా, ఒకటి, ఆరో వార్డు సభ్యులు కొల్లపు బంగారుబాబు, కర్రి శ్రీనివాసరెడ్డి బలపరిచారు. దీనికి వార్డు సభ్యులు మద్దతు తెలపడంతో, ఉప సర్పంచ్‌గా కేఎస్ఎన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు. అనంతరం అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని కేఎస్ఎన్ రెడ్డికి అందజేశారు. ఇలాఉండగా ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కేఎస్ఎన్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో పంచాయతీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేతల సుధాకర్‌రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుమంగళి త్రినాథరెడ్డి, మాజీ సర్పంచ్ గంగరాజు, పార్టీ నాయకులు పడాల నాగిరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి మణికంఠరెడ్డి, కోనాల సాయిరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో పేదల అభ్యున్నతి

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- ఉత్సాహంగా గడప గడపకూ..



రాజంపేటలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, విజయలక్ష్మి

సీతానగరం: నవరత్న పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. సీతానగరం మండలం మునికూడలి, వెదుళ్లపల్లి పంచాయతీ పరిధిలోని రాజంపేటల్లో గురువారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాజంపేటలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని, ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రజా సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలను జగన్ అమలు చేస్తున్నారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చాలా ఉత్సాహంగా జరుగుతోందన్నారు. జగన్ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నామన్నారు. జగనన్న ప్రజాపక్షపాతి అని, ప్రజల క్షేమం కోరే ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ –2 సత్యం మదన్ బాబు, వైఎస్సార్ సీపీ మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, కవల కృష్ణమూర్తి, రాచూరి గోవింద్, అంబటి రాజు, గారపాటి నాగరాజు, పీసపాటి కేశవరావు, రేఖపల్లి భద్రరావు, గొల్లవిల్లి వెంకటేష్, కవల దుర్గం, ఎల్ఐసీ ఏసు, అంబటి రాజు, కొల్లి చిరంజీవి, మద్దాల కొండలరావు పాల్గొన్నారు

విజ్ఞాన వికాసానికి మూలాధారం

రంగంపేట: గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి మూలాధారమని లైబ్రేరియన్ ఎస్.రామకోటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలను రామకోటేశ్వరరావు ప్రారంభించారు. పాఠ్యాంశాలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీల్లో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపూడి: విద్యార్థి దశ నుంచి పిల్లలు పోటీతత్వం అలవర్చుకోవాలని పెదపూడి గ్రంథాలయ అధికారి కృష్ణవర్ధన్ అన్నారు. పెదపూడి మార్కెట్ సెంటర్‌లోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇతర ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజు బహుమతీ ప్రదానం చేస్తారు. ముందుగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణ చిత్రపటానికి కృష్ణవర్ధన్ నివాళులర్పించారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని చెప్పారు.

వ్యాసరచన పోటీలు

మధురపూడి: కోరుకొండ శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కె.సత్యనారాయణ, గ్రంథాలయాధికారి వీవీ శ్రీనివాస్, హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ జాలీ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సీతానగరం గ్రంథాలయంలో గురువారం లైబ్రేరియన్ తేలి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి, వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజానగరం: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకర్తలకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల 2 హెచ్ఎం పీవీవీ భీమేశ్వరరావు, లైబ్రేరియన్ కె.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

- ఎమ్మెల్యే రాజా చొరవతో ప్రగతి
- ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్

రాజానగరం: ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని నరేంద్రపురంలో సర్పంచ్ తంగెళ్ల మునలయ్యతో పాటు సహా 250 మంది జనసేన, టీడీపీలకు చెందిన కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి వడ్డి చిన్ని ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ పార్టీ కండువాలు వేసి, స్వాగతం పలికారు. తొలుత వడ్డి శ్రీనివాస్ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ అనంత్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 19 నియోజకవర్గాలలో అభివృద్ధిలో రాజానగరాన్ని మొదటి వరుసలో నిలిపిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అని పేర్కొన్నారు. కరోనా వైరస్ వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజలలో ఒకడిగా మెలుగుతూ, అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు.

వైఎస్సార్ సీపీలోకి స్వచ్ఛందంగా..

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ప్రతిపక్షాలకు చెందిన వారు స్వచ్ఛందంగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. 2014 ఎన్నికలలో 650 వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మ్యానిఫెస్టోను సైతం మాయం చేసిన మాయగాడు చంద్రబాబు అన్నారు. నవరత్నాలతో పాటు మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలలో 99.5 శాతం వరకు అమలు చేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో రూ.వెయ్యి కోట్ల వరకూ పేదలకు ఆర్థిక చేయూతనిచ్చామని, మరో రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. స్థానిక సంస్థలలో వైఎస్సార్ సీపీ గుర్తు, జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో గెలుపొంది, పార్టీ ఫిరాయించిన కొందరు చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ, వారికి దమ్ము, ధైర్యం ఉంటే ఆయా పదవులకు రాజీనామా చేసి, ప్రజాక్షేత్రంలో ఎవరు ఏమిటో నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, సొసైటీ చైర్‌పర్సన్ పంపన శ్రీనివాస్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి



బలభద్రపురంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

గోకవరం: ప్రజా సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని ఇటికాయలపల్లి, గాదెలపాలెం, గోపాలపురం గ్రామాల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, సర్పంచ్ కమ్మెల అచ్చిబాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, నాయకులు తోలేటి రాంప్రసాద్, కండేపల్లి రాంబాబు, తుపాకుల నాగేశ్వరరావు, రేలంగి అప్పారావు, కుంచే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బలభద్రపురంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురం సచివాలయం–2లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత సర్పంచ్ బుంగ రామారావు సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీబీటీ, నాన్ డీబీటీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుమారు 7,500 మంది లబ్ధిదారులకి దాదాపు రూ.26 కోట్లు అందించినట్టు వివరించారు. ఆయా సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వివరించారు. అనంతరం స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రొంగల పద్మావతి, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి శేషకుమారి, పార్టీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, నాయకులు కొవ్వూరి సత్తిబాబు, రొంగల అప్పాజీ, ఎంపీటీసీలు సబ్బెళ్ల సుజాత వీరరాఘవరెడ్డి, చిన్నం వీరరాఘవరెడ్డి, మేడపాటి ఆనందరెడ్డి, కొవ్వూరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం పెదరాయవరం గ్రామంలో సచివాలయం వద్ద గురువారం అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మాచిన గోవిందరాజు ఆధ్వర్యంలో జరిగింది. జెడ్పీటీసీ రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ముందెన్నడూ జరగనంత అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. ఇది కొనసాగాలంటే మరోమారు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా జరిగిన లబ్ధిని ప్రజాప్రతినిధులు వివరించారు. ఈ డిస్‌ప్లే బోర్డును ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. పార్టీ జెండాను మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌ను అందించారు. లబ్ధి పొందిన వారి వివరాలు తెలుసుకున్నారు. అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పోతుల బులివీర్రాజు, సర్పంచ్ బరగటి సుజాత, ఉప సర్పంచ్ మద్దిపాటి వీర్రాజు పాల్గొన్నారు.



ఇటికాయలపల్లిలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



పెదరాయవరం సచివాలయం వద్ద డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సుపరిపాలన కోసం జగన్ కావాలి

పెదపూడి; రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ సుపరిపాలన కావాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అచ్యుతాపురత్రయం సొసైటీ చైర్మన్ గుండా ఈశ్వరరావు అన్నారు. అచ్యుతాపురత్రయం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, గ్రామసభ నిర్వహించారు. అనంతరం వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధి వివరాలు సేకరించారు. అర్హులైన వారి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడబాల అనురాధ, ఎంపీటీసీ పెండెం జ్ఞాన ప్రసూన, ఈవోపీఆర్డీ ఆర్వీ సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, రామేశ్వరం సర్పంచ్ కొటికలపూడి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

భోజనం వితరణ

సీతానగరం: చినకొండేపూడిలోని షిర్డీ సాయిబాబా వసతి మందిరం ఆధ్వర్యంలో దాతల సహకారంతో గురువారం పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. యనమండ్ర సాయి మనువడు సాయి సిద్ధార్థ పుట్టిన రోజును పురస్కరించుకుని 150 మందికి భోజనం పంపిణీ చేశారు. సేవా సమితి సభ్యులు నేరుగా నిరుపేదలకు వెళ్లి అందించారు.